విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 22, అక్టోబరు -2024 4 పేజీలు

కొండమీద కానరాని శ్రీవారినగ.. పూజారి సస్పెన్షన్.!

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సుమారుమూడులక్షలు విలువగల 45 గ్రాముల బంగారు పూసలదండ మాయమయిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూలై 24వ తేదీ దేవస్థానం నగల తనిఖీ అధికారి చంద్రమౌళి ఆధ్వర్యంలోచేపట్టిన బంగారు నగల లెక్కింపు సందర్భంగా ఈ విషయం బయటకు వచ్చింది. దేవస్థానం నగల నమోదు రిజిస్టరుకు, నగలను సరిపోల్చి చూసినపుడు బంగారు పూసలదండ కానరాని విషయాన్ని అధికారులుగుర్తించారు. స్వామి అలంకరణకై నగలు పెట్టెతాళాలు గుడిపూజారివేదగిరి లక్ష్మీనరసింహా చార్యులువద్ద ఉండడంతో ఆయనను బాధ్యుడిగాగుర్తించి ఈనెల 19వ తేదీనసస్పెండ్ చేసి వివరణ కోరినట్లు దేవస్థానంముఖ్య కార్యనిర్వ హణాధి కారి అరవ రాధాకృష్ణ సోమవారంతెలిపారు. జూలై 24న విషయం బయటపడితే మూడునెలల పాటుచర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురుఅనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. గతంలోకూడా పూజారిపైపలు ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. ఈవిషయమై పూజారిని వివరణకోరగా దేవస్థానాలలో నగలు కనిపించకుండా పోయే సంఘటనలు సర్వసాధారణమని బుధవారం నగనుతిరిగి దేవ స్థానానికిఅప్పగిస్తానన్నాడు. దేవస్థానంరిజిస్టరులోనమోదు చేయిం చకుండా నేరుగా సమర్పిస్తున్న కానుకలలోఎన్ని క్రైంకర్యాలు జరుగు తున్నాయో అని భక్తులుఅనుమానంవ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై ఈవో మాట్లాడుతూ భక్తులుదేవస్థానం కార్యాలయంలో సమర్పించే కానుకలను రిజిస్టర్లో నమోదు చేయించి విధిగారసీదుపొందాలని తెలిపాడు.

రాళ్లపాడు ప్రాజెక్టు పరిశీలించిన సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి బి సురేష్ బాబు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం మండలంలో ఉన్న రాళ్లపాడు ప్రాజెక్టుని సోమవారం సిపిఐ నియోజక వర్గం కార్యదర్శి బి సురేష్ బాబు పరిశీలిం చారు. ఈ సందర్భంగా బి సురేష్ బాబు మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టులో నీటిని చూసి రైతులు ఆనందంతో ఉన్నారని ఈసారైనా ప్రభుత్వం రైతులకు సాగు నీరు ఇవ్వాలని గత పది సంవత్సరాల నుండి ప్రాజెక్టు కింద నీరు లేక రైతులు వరి సాగు చేయలేక భూములను బీడిగా పెట్టడం జరిగిందని ఈసారి కురిసిన వర్షాలకి ప్రాజెక్టు నిండుకుండలా ఉందని అదేవిధంగా సోమశిల వరద నీళ్లు రావడంతో రాళ్లపాడుకి రావాల్సిన వాటనీరు కూడా వస్తుందని ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకొని రైతులకు సాగుకు నీళ్లు ఇవ్వాలని అదేవిధంగా ప్రాజెక్టు కింద ఉన్న నోట మూడు గ్రామాలకు త్రాగునీరు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూతల శ్రీనివాసులు, కసుకుర్తి సుబ్బారావు, పంట మాల్యాద్రి, ఎస్కే ఖలీల్ పాల్గొన్నారు.

పోలీస్ మహనీయుల త్యాగం అజరామరం- మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : దేశ ప్రజల రక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ మహనీయులకు నివాళి అర్పిస్తూ,వారికుటుంబాలకుఅందరంతోడుగాఉన్నామని తెలియజేసే మహత్తరమైన రోజేపోలీసుఅమరవీరుల దినోత్సవమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లోపోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పోలీసు లాంఛనాలతోఘన నివాళిఅర్పించారు.అనంతరం వారి కుటుంబాలకుప్రభుత్వం తరఫునచెక్కులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూదేశసరిహద్దుల్లోతమప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలోఎందరో సైనికులు అసువులుబాస్తున్నారన్నారు. అటువంటి వారిత్యాగనిరతిని గుర్తుచేసుకుంటూ వారికుటుంబాలకు ఎల్ల ప్పుడూ తోడుగా ఉంటామని సందేశాన్ని ఇచ్చేందుకు ఇటువంటి సంస్మరణ దినోత్సవాన్నిజరుపు కుం టున్నామన్నారు.దేశ సరి హద్దుల్లో సైన్యం నిత్యం పోరాడుతూనే ఉంటుందని, సముద్ర మట్టానికి దాదాపు ఐదు కిలోమీటర్ల ఎత్తున ఉన్న హిమాలయాల్లో తమ ప్రాణా లను సైతంప్రాణంగా పెట్టిదేశాన్ని కాపాడుతు న్నారన్నారు. అదే విధంగా దేశఅంతర్గతభద్రత విష యంలో పోలీసులు నిత్య పోరాటం చేస్తున్నారన్నారు. నక్సలిజాన్ని రూపుమాపేందుకు ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా వల్ల యువత తమభవిష్యత్‌ను పాడుచేసు కుంటున్నారని, దీనిని సమర్థంగాఎదుర్కొనేందుకు పోలీస్ శాఖవారు కృషి చేయాలన్నారు.పాఠశాలలు, కళాశాలల స్థాయిలో ఎన్సీ సీలో విస్తృతంగా విద్యార్థులను చేర్చే విధంగాజిల్లా కలెక్టర్ జిల్లాఎస్పీకృషి చేయాలన్నారు. దీనివల్లచిన్న వయసులోనే క్రమశిక్షణ,దేశభక్తి పెరిగి రక్షణ దళాలలో చేరిదేశానికిసేవ చేయాలనేస్ఫూర్తికలుగుతుం దన్నారు. అదేవిధంగా పోలీస్ సెలక్షన్స్ లోనిలిచి, శిక్షణలో ఉద్యోగాలు త్రుటిలో తప్పిపోయిన వారికి దేవ దాయ శాఖలో సెక్యూరిటీ గార్డ్స్ గాతీసుకునేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రేపటి సమాజానికి భద్రత కల్పించే ప్రక్రియలో ప్రాణాలను అర్పించిన వారికి నివాళి ఘటించడమే కాకుండా ఆయాకుటుంబాలను భవి ష్యత్తులో కూడాఆదుకుంటామన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ మాట్లాడుతూ పోలీసు అమర వీరులత్యాగాలకుగుర్తుగా సంస్మరణ దినోత్సవం జరుపు కుంటున్నామని, సమాజ రక్షణకై

కుంభాభిషేకంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు:మనుబోలు మండలం బద్దెవోలులో శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం సోమవారం నూతన విగ్రహాల ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జ్యోతి దంపతులు, టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సోమిరెడ్డి కుటుంబసభ్యులు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి పొన్నూరు రామకృష్ణయ్య, మధు నాయుడు, కిష్టమ నాయుడు, సురేంద్ర రెడ్డి, హనుమంత నాయుడు, శేఖర్ నాయుడు, నిఖిల్ రెడ్డి, మధుసూదన్ రావు, శివుడు రాజా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరలు భారీగా పాల్గొన్నారు.

అధికారపార్టీ అండతో పార్కులు ఆక్రమణ -ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అధికార పార్టీ ప్రోద్బలంతో నెల్లూరులో 13 వ డివిజన్ లో ప్రజలకు ఉపయోగపడే పార్క్ స్థలంలోఅర్ధరాత్రిపూట జరుపుతున్నఅక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్పందనలో నెల్లూరునగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు. నెల్లూరులో 13 వ డివిజన్ హెచ్ పి గోడౌన్ సమీపంలోనినాలుగు పార్కుల సెంటర్ వద్ద ప్రజలకుఉపయోగ పడే పార్కు ముందు అడ్డంగా చేబడుతున్నఅక్రమ నిర్మాణం పైచర్యలు తీసుకోవాలని కోరుతూవైసిపి నాయకులు 13 వడివిజన్ కార్పొరేటర్ఊటుకూరు నాగార్జున వైస్సార్సీపీ నాయకులతోకలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కుఅక్రమ నిర్మాణ పనులనుతక్షణమేఅరికట్టాలని పార్కు స్థలాన్ని సంరక్షించే విధంగా హేచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలనికోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇంతవరకుఒక్క హామీకూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు.నెల్లూరు నగరానికి మంత్రి నారాయణ ఇచ్చినహామీలు కూడాపక్కన పెట్టేసారని విమర్శించారు.ఇవేమీ పట్టించుకోకుండా టీడీపీ నేతలు నెల్లూరులో ప్రజలకు ఉపయోగపడే స్థలాలముందు అక్రమనిర్మాణాలకుపాల్పడుతున్నారని అన్నారు.13 డివిజన్ లో పార్కు స్థలంలో టిడిపినేతలు ఆక్రమణలకు తెరలేపుతున్నారని అన్నారు .ప్రజలకు ఆహ్లాదం పంచే పార్కుల్లో వారు ఇష్టా రీతిలో అర్ధ రాత్రి సమయంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి పార్కుల ప్రశాంత వాతావరణన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.అక్రమ నిర్మాణం జరుగుతున్న విషయాన్ని నిన్నటి రోజునే తాము మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురావడం జరిగిందని.కమిషనర్ చర్యలు తీసుకుంటామనిహామీఇచ్చినప్పటికీ అక్కడ రాత్రివేళల దౌర్జన్యంగా నిర్మాణంసాగిస్తున్నారన్నారు. అందుకే నేరుగా కమిషనర్‌ని కలిసి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నీలి రాఘవరావు,వైసిపి నాయకులునేతాజీ సుబ్బారెడ్డి, అబ్దుల్ మస్తాన్,మాభాష, వైసిపికార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు మనసుపెట్టి పనిచేయండి- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులతో సమన్వయం చేసుకుంటూ అధికారులు పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. సోమవారం కోవూరు మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమావేశంలోఆమె ముఖ్య అతిథిగా పాల్గొనిప్రజాసమస్యలు ఆలకించారు. వివిధశాఖలకుసంబంధిన మండల స్థాయి అధికారులు తమ శాఖల పరిధిలో జరిగే కార్యకలాపాలకు సంబంధించి వివరాలనుసభలో ప్రస్తావించారు.మినీఅసెంబ్లీసమావేశాలను తలపించేలా జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పలు సంస్థాగత సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులుఅధికారులను ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో గృహ నిర్మాణాలలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పాలని లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి ఆర్అండ్ బిఏఈపైప్రశ్నలవర్షం కురిపించారు.గుంతలమయమై వున్న రోడ్ల దుస్థితి, ఆక్రమణలు, అనధికార విద్యుత్ కోతలపై సమాధానం చెప్పాలని సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని సభ్యులు పట్టు పట్టారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యం చేసుకొని సభ్యులను శాంతింపచేశారు. మండల సాగునీటి రంగ పురోగతి వివరిస్తూ నవంబర్ 1 వ తేదీన జరిగే జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం అనంతరం కలెక్టర్ ఆదేశాల తరువాత రైతాంగానికి నీళ్లు విడుదల చేస్తామన్న ఇరిగేషన్ ఎఇ ప్రకటించడంతో సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిఅవసరమైతే తాను కలెక్టర్తో మాట్లాడుతానని కోవూరునియోజకవర్గ పరిధిలోని12,500ఎకరాలకుముందుగా సాగు నీరు విడుదల చేయాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కీలకమైన రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, విద్య, ఇరిగేషన్, విద్యుత్, వ్యవసాయం తదితర శాఖలకు చెందిన అధికారులలో చాలా మంది బదిలీలలో భాగంగా కొత్తగా వచ్చి వున్నారని స్థానిక పరిస్థితులపై అవగాహన పెంచుకొని స్థానిక నాయకులతో సమన్వయం చేసుకొని పని చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రైతులు సబ్సిడీలు, పేదలకు లబ్ధి చేకూర్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు చేరువై వాటి ద్వారా ప్రజలకు మేలు జరిగేలా కృషి చేయండి మీ కేమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకురండి. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజలకు చేర్చే దిశగా పని విధి నిర్వహణలో మెరుగైన పనితీరు కల్పించాలని కోరారు. రాజకీయాలనేవి ఎన్నికల వరకేనని ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులతో సహకరించాలని వైసిపికి చెందిన ప్రజా ప్రతినిధులకు హితవు పలికారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తుమ్మల పార్వతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సాయి లక్ష్మి, జెడ్పిటిసి శ్రీలత,తహసీల్దార్ నిర్మలానంద బాబా,ఎంపిడిఓ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ మహనీయుల త్యాగం అజరామరం- మంత్రి ఆనం

(మొదటి పేజీ తరువాయి)

పోరాడుతున్న పోలీసులకృషిస్ఫూర్తిదాయకమన్నారు. వారు ఎల్లప్పుడూ ప్రజల మనసుల్లోని లిచిఉంటారని వారిసేవ లను కొని యాడారు. జిల్లాకలెక్టర్ ఆనం ద్మా ట్లాడుతూ 1959వసం వత్సరం అక్టో బరు 21వ తేదీ జమ్మూ కాశ్మీర్ లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి ఐదుకిలోమీటర్ల ఎత్తున గల భారత దేశ సరిహద్దు అయినలడాక్ భూభాగంలోకి చైనా దురాక్రమణకు పాల్పడిన సమయంలో అసువులు బాసిన వీరజవాన్లకు నివాళిగా ప్రతి సంవత్సరం అక్టోబర్21నపోలీస్అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. గతసంవత్సరంవిధినిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీస్ సిబ్బందికి తమ ప్రగాఢ నివాళి అర్పిస్తున్నామన్నారు.అదేవిధంగా అమరులైన వారి కుటుంబాలను ఆదుకునేందుకు, అవ సరమైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు సంసిద్ధంగా ఉంటుందన్నారు. ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల నుండి మన ఇంటి సరిహద్దుల వరకు అనునిత్యం కాపాడుతూ తమ ప్రాణాలనుసైతం ఒడ్డిజవాన్లు, పోలీసులు పోరాడుతున్నారన్నారు. జిల్లాలో పోలీస్ సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రతి శుక్రవారం వారి సమస్యల పరిష్కారానికికృషిచేస్తున్నా మన్నారు.జిల్లాలోగతసంవత్సరం ప్రాణాలోదిలిన12మంది పోలీసు వారికి నివాళి అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వంతరపునపరిహారం అందిం చామన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్,నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, రూరల్ డిఎస్పి శ్రీనివాసరావు తోపాటు పలువురు ఇన్స్పెక్టర్లు సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు పోలీస్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి పోలీసులు నెల్లూరు నగరంలో పోలీస్ కవాతు నిర్వహించారు.

కలువాయిలో ఘనంగా అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-కలువాయి : అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని కలువాయి గ్రామానికి చెందిన అమరవీరుడైన అనకర్ల కేశవులు జ్ఞాపకార్థంగా కలువాయి బస్టాండ్‌లో స్థాపించిన అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా అమరవీరుల దినోత్సవం సందర్భంగా అనకర్ల కేశవులు కుటుంబ సభ్యులు, మిత్రులు పోలీస్ శాఖ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, మండల విద్యాశాఖ అధికారి జి శేషగిరిరావు, కలువాయి సబ్ ఇన్స్పెక్టర్ కే సుమన్, డాక్టర్ రాజేష్,బివిఎన్ఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బా స్ ఆలి, కేశవుల తల్లిదండ్రులు,బిటిఏ మండల అధ్యక్షులు పెంచలరావు,సీఆర్ఎంటి నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు కేశవులు స్నేహితుడు సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం దగ్గర ఘనంగా నివాళులర్పించి విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ర్యాలీ నిర్వహించారు. అమరుడైన కేసుల జ్ఞాపకార్థంగా వారి తల్లిదండ్రులు అనకార్ల చెన్నయ్య, పెంచులమ్మ సోదరీ మణులు కేశమ్మ,శ్రీదేవి,పోలీస్ శాఖ సిబ్బంది, వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర-జలదంకి : విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని జలదంకి ఎస్సై లతీపున్నిసా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు పోలీస్ శాఖ సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్వహించారు. అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలని,దేశం కోసం, దేశ ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం అని మండల సబ్ ఇన్స్పెక్టర్ లతీపున్నీసా అన్నారు. జలదంకి మండల బస్టాండ్ సెంటర్ లో అమరవీరుల కోసం సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ ను భారీ ఫ్లెక్స్ ను శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత బి అయ్యల్ రెడ్డి ఏర్పాటు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పోలీస్ అధికారులు, అమరవీరులకు నివాళులర్పించారు. ఎస్సై లతీపున్నీసా సిబ్బందిని టిడిపి నాయకులు చిట్టా బత్తిన మస్తాన్ రెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి కంచర్ల వినోద్, సాయి విద్యాసంస్థల అధినేత అయ్యల్ రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.

కావలి ఆర్డీఓను కలిసిన జన సైనికులు, వీర మహిళలు

విశాలాంధ్ర-కావలి : కావలి ఆర్డీవో వంశీకృష్ణ ను సోమవారం కావలికి చెందిన జనసైనికులు, వీర మహిళలు ఆర్డీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దుస్సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఆర్డీవో వంశీకృష్ణకు జనసేన పార్టీ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అందించారు.జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య మాట్లాడారు. కావలి ఆర్డిఓ వంశీకృష్ణ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవి, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వరరావు, వార్డు ఇన్చార్జులు జానీ, సాజిత్, రమణయ్య, షమ్మీ, జిల్లాని, వీర మహిళలు భవాని, జ్యోతి, జన సైనికులు తోట రాజేష్, తోట సాయి, జిల్లెల్ల కొండయ్య, అలహరి సందీప్ ,భాస్కర్, వినోద్, కళ్యాణ్ ,మహేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మణికంత, మాధవ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అమ్మకానికి టిడిపినేతలు దౌర్జన్యం-పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు 48 వ డివిజన్ పొర్లు కట్ట వద్ద పేదల నివాసాలను తెలుగుదేశం పార్టీ నేతలు దౌర్జన్యంగా ఖాళీ చేయిస్తున్న విషయాన్ని తెలుసుకొని.. స్థానిక వైసీపీ నేత సిద్ధిక్ మరియు నగర వైస్సార్సీపీ కార్పొరేటర్లు, నాయకుల తో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖరరెడ్డి.అక్కడిబాధితులపై అధికార పార్టీనేతలు చేస్తున్న ఆగడాలనుఖండించారు. పేదలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దాని కంటే ఎక్కువ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిఈరోజు పేదప్రజలకునిలువనీడలేకుండా చేస్తున్నారన్నారు. పొర్లు కట్ట ప్రాంతంలో ఎన్నోసంవత్సరాలుగా పేదలు నివాసాలు ఏర్పరచు కొనికూలినాలి చేసుకొని బతుకుతున్నారని అలాంటి వారిపై అర్ధరాత్రివేళ దౌర్జన్యంచేసిఇల్లు కూలగొట్టాలనుకోవడందారుణమన్నారు.అర్ధాంతరంగా పేదల ఇళ్లను తొలగించి వారినిఇక్కడి నుంచివెళ్లి పోవాలంటేవాళ్ళు ఎక్కడకిపోతారన్నారు.వ్యక్తిగత సంపాదన కోసం ఇసుక తరలించేందుకు నది కట్టను సైతం తొలగించి రోడ్డు వేసేందుకు పేదల ఇళ్లను తొలగించడంఏమిటనిప్రశ్నించారు.నదికట్టను తొలగించడం వలన వరదలువచ్చినప్పుడు ఆ ప్రాంతంఅంతా ఇటీవల విజయవాడ తరహాలోపూర్తిగా ముంపునకు గురిఅయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు,నది కట్ట తొలగించడం మరియు ఇళ్ల తొలగింపుపనులకు స్వస్తి పలకాలని కోరారు.లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసంఉద్యమిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైసిపిరాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజాహుస్సేని కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున, వేలూరు మహేష్, నీలి రాఘవరావు, వైసిపినాయకులునేతాజీసుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

దగ్ధమైన షాపును పరిశీలించి, బాధితున్ని పరామర్శించిన ముస్లిం ఐక్యవేదిక

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని ముస్లిం సోదరుడు షేక్ రఫీ టైర్ల షాపు ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైన సంగతి తెలుసుకొని కందుకూరు నియోజకవర్గ ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో పరిశీలించారు. బాధితున్ని పరామర్శించి మనోధైర్యంతో ఉండాలన్నారు. తిరిగి వ్యాపార రంగంలో పురోభివృద్ధి సాధించుటకు కృషి చేయాలన్నారు. అందులకు గాను ముస్లిం ఐక్యవేదిక తన పరిధిలో తగిన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ ఫజుల్లా, మునీర్ బాయ్, ఎస్.ఎం భాష తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ

విశాలాంధ్ర -కావలి : బెంగుళూరు వాసులకు కీ శే ఎన్.కమలాదేవి జ్ఞాపకార్థంగా వారి కుమారులు కోడల్లు ఎన్ గోవింద రాజులు- శ్రీ హరిణి, ఎన్ సత్య ప్రసాద్ - పద్మ ప్రసాద్ల సహకారంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ యొక్క సంస్థ ద్వారా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయించిన దాతలు ఎన్ గోవింద రాజులు-శ్రీ హరిణి, ఎన్ సత్యప్రసాద్ -పద్మ ప్రసాద్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నానని తెలిపారు. అలాగే కీ శే ఎన్ కమలా దేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నాము. సత్య ప్రసాద్ బెంగుళూరులో ఉన్నా కూడా గత నాలుగు సంవత్సరాలుగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నారని తెలిపారు.

సర్పంచ్ భౌతిక కాయానికి నివాళి

విశాలాంధ్ర-ఉలవపాడు : మండలంలోని బద్దిపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ కూనం అనిల్ రెడ్డి గారి భౌతిక గాయానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రభుత్వ అధికారి,నాయకులు, సందర్శించి నివాళులు అర్పించారు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు, కావలి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాపరెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ విజయ కుమార్, ఉలవపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జెసిఎస్ కన్వీనర్ వెలిచేర్ల ధనకోటి, మండల వైస్ యం పి పి ఫజుల్, మాజీ జడ్పీటిసి కొటు కొటిలింగం, భీమవరం నాయకులు చీమకుర్తి కృష్ణారెడ్డి, సర్పంచ్ తనయుడు యం.నాగేశ్వరరావు, చాగొల్లు నాయకులు సర్పంచ్ భర్త లేళ్ళపల్లి చంద్రశేఖర్, ఉలవపాడు మాజీ సర్పంచ్ దార్ల కోటేశ్వరరావు, నాయకులు జనార్దనరెడ్డి, సుధాకర్,బాల కోటయ్య్యా, వైసీపీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలుతో కలసి వారి కుటుంబానికి పెద్దలు అయినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూనం రాఘవ రెడ్డి ని మరియు కుటుంబ సభ్యులును పరామర్శించి, సానుభూతి తెలియచేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల కేంద్రంలోని నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై సోమవారం రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై యూ టర్న్ తీసుకుంటున్న బైక్ ని మరో బైక్ వచ్చి ఢీకొనడంతో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యాయి.ప్రమాదంలో తీవ్ర గాయాలైన ఇద్దరిలో ఒకరు మర్రిపాడు భారత్ పెట్రోల్ బంక్ యజమాని మధుబాబు కాగా మరొకరు బెడుసుపల్లి గ్రామానికి చెందిన పెంచలనర్సింహులు గా స్థానికులు గుర్తించారు. 108సమాచారం తెలియజేయడంతో గాయపడిన ఇరువురిని చికిత్స కొరకు ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు .ప్రమాదంలో గాయపడిన ఇద్దరిలో ఒకరు స్కూల్ నుంచి పిల్లల్ని తీసుకువచ్చేందుకువెళ్తుండగా మరొకరు స్కూల్లో పాపని వదిలి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది..

డిప్యూటీ తాహసిల్దార్‌కి జట్లకోండూరు గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర -మనుబోలు: జట్లకొండూరు పంచాయతీ కొండూరు సత్రం, స్మశానం, ఆక్రమించిన భూకబ్జాదారుని పై చర్యలు తీసు కోవాలని జట్లకొండూరు గ్రామస్తులు, ఉప సర్పంచ్ తులసీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తాహసిల్దార్‌కి వినుత పత్రం అందజేశారు. భూకబ్జా చేసిన గ్రామ నాయకుడు మీద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు,రిజిస్ట్రేషన్ కి సంబం ధించిన పేపర్స్ గూడూరు సిండికేట్ బ్యాంకులో లోను కూడా తీసుకున్నాడు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి చర్యలు తీసుకొనవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలుపాల్గొన్నారు.

శివాలయంలో చోరీకి యత్నం

విశాలాంధ్ర-మర్రిపాడు : మండల పరిధిలోని నందవరం గ్రామంలోని శివాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించారు. శివాలయం గేటు తాళాలు పగలగొట్టి శివాలయంలోకి చోరబడి హుండీ పగలగొట్టెందుకు తీవ్రంగా ప్రయత్నించి వీలుకాక హుండీ వదిలి పరారయ్యారు. గ్రామస్తుల సమాచారంతో హుటాహుటిన ఎస్ఐ శ్రీనివాసరావు ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తుల సమక్షంలో హుండీని తెరిపించి చోరీ జరగలేదని నిర్ధారించారు.

మండల సాదారణ సర్వసభ్య సమావేశం -ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర -రాపూరు:రాపూరు మండల ప్రజా పరిషత్ సమావేశహల్ లో బుధవారం సర్పంచ్‌లు, మండల కోఅప్షన్ సభ్యులు, ప్రాదేశిక నియోజకవర్గాల సభ్యులు మండల అధికారులతో సాదారణ సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించ డం జరుగు తుందని మండల అభివృద్ధి అధికారిణి భవాని తెలిపారు.

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

విశాలాంధ్ర -కొండాపురం:పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం ఎస్సై ఎం.వెంకట్రావు ఆధ్వర్యంలో కొండాపురంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులతో కలిసి పోలీసు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఎస్ఐ మాట్లాడుతూ పోలీసులు ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలు కాపాడుతూ ఉంటారన్నారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకి మోటార్ సైకిళ్లు ఇవ్వరాదని సూచించారు. 18 ఏళ్లు నిండిన వారు తప్పక లైసెన్స్ పొంది హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఏపీ మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర -కావలి :కావలి శ్రీనివాస కల్యాణమండవం నందు శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి పొన్నగంటి మాధవి ఆధ్వర్యం లో....స్వచ్చేంద సంస్థల అధ్యక్షులు ఎస్ కే . బాష అధ్యక్షతన.. పేదలకు కుట్టుమిషన్లు, సర్టిఫికెట్స్, డ్రెస్సులు పంపిణిపై కార్యక్రమం లో.. మాధవి మాట్లాడుచు 2018వ సం నుండి, మా ట్రస్ట్ కేవలం పేదమహిళలకు, జీవనోపాధి, కల్పించాలానే, ఉద్దేశము తో మనసున్న దాతల సహాయ, సహకారములతో ఇటువంటి మంచి కార్యక్రమము లు చేస్తున్నానని తెలిపారు. గౌరవ అతిధి, ప్రవాస భారతీయులు(కెనడా) మింది శ్రీనివాస్, విశిష్ట అతిధి, కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి.శ్రీధర్, ఇ కేర్ ఫౌండేషన్, శ్రీనాద్ రెడ్డి హాజరై. ప్రసంగిస్తు.పేద మహిళలకు, జీవనోపాధి కల్పించాలనే, మంచి ఆలోచన,దృక్పధం తో, దాతల సహాయతో.. పొన్నగంటిమాధవి,మూడు నెలలు ఉచిత కుట్టు శిక్షణఇచ్చి 16మంది మహిళలకు, సర్టిఫికెట్స్, మరియు పేద మహిళలకు 4 గురికి కుట్టు మిషిన్లు, పేద బాలికలకు డ్రెస్సెస్ పంపిణి చేయడం జరిగింది.ఇప్పటి వరకు మూడు బ్యాచ్ లు పూర్తి అయినవి,4వ బ్యాచ్ ఈనెల 24వ తేదీనుండి ప్రారంభంఅవుతుంది అని, పేద మహిళలకు ఇలాంటి మంచి కార్యక్రమాలు, అంకిత భావము తో చేయడం చాలా సంతోషం అని తెలిపారు, తదుపరి ప్రవాసభారతీయులు, మింది శ్రీనివాస్‌కి చిరు సత్కారం చేసి, ప్రముఖ, కవి చురకశ్రీ, ఉపాధ్యాయులు, హాయ్యుల్ హయ్యుమ్ సన్మానంపత్రం, చదివి, అందజేశారు.

పోలీసు అమరవీరుల స్మృతి దినం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు:పోలీసు అమ రవీరుల వారోత్సవాలు ఈనెల 21 నుండి 31 వరకు జరుగు వారోత్స వాల సందర్భంగా సోమవారం రాపూరు పోలీస్టేషనన్‌లో సిఐ విజ య కృష్ణ, ఎస్ ఐ వేంకట్ రాజెష్ అద్వార్యాన సిబ్బంది తో అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులు, ఉపా ద్యాయులతోర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసి న అమర పోలీసుల్ని గుర్తు చెసుకో వడం తో పాటుసమాజంలో కీలకమైన పోలీ సుల పాత్ర,విధులు, త్యాగ ల గురిం చి ప్రజల్లోఅవగాహనతీసు కోని రావడంకోసం విద్యార్థులు, ఉపాధ్యాయులతో రాపూరు పట్టణం లో ర్యాలీ నిర్వహించి పోలీసు అమరవీరులకు జోహార్లు తెలిపారు.

ట్రూఅప్ చార్జీలను రద్దు చేయాలని సిపిఎం ధర్నా..

విశాలాంధ్ర -కావలి : సిపిఐ ఎం రాష్ట్ర పిలుపుమేరకు ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో పెంచుతున్న విద్యుత్తు చార్జీలను రద్దు చేయాలని కోరుతూ సోమవారం కావలి విద్యుత్ డి. ఈ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డి .ఈ కి అర్జీని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సుమారు నాలుగు నెలలకి ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ట్రూ అఫ్ చార్జీలు పెంచబడడం ఇది చాలా దుర్మార్గమైన విషయమని ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి ట్రూవాప్ చార్జీల పేరుతో 8,114 కోట్ల రూపాయలు ప్రజలపై భారం పడబోతుందన్నారు. ప్రజలకు మోయలేని భారం అవుతుందని గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కరెంటు విద్యుత్ చార్జీలు పెంచితే పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ నాయకులు వై. కృష్ణమోహన్, జి. మధుసూదన్ రావు నాయకులు పి. తిరుపాలు, వి. బాబురావు, మహిళా నాయకులు పి.అరుణ, లక్ష్మీతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగు,తాగు నీటికి ఇబ్బంది లేకుండా చూస్తాం... సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందు కూరు నియోజకవర్గానికి సాగు, తాగునీటి సరఫరాకు తలమానికమైన రాళ్లపాడు ప్రాజెక్టు నుండి నూటమూడు గ్రామాలకు పైగా మంచినీటి సరఫరా జరుగుతుందని మంచినీటిని శుద్ధి చేయడంలో సరైన మార్గ దర్శకాలు చేపట్టడం లేదు శుద్ధి కార్యక్రమం త్వరితగతిన చేపట్టి గ్రామాలకు సురక్షిత నీటిని అందించి ప్రజల ఆరోగ్య పరిరక్షణ చేయాలని కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ దివి శివరాం ఈరోజు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీపూజ ను కలిసి వివరించారు. ఈమధ్య రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శించినప్పుడు ప్రాజెక్టులో నీటిని,శుద్ధి ట్యాంకర్ దగ్గర నీటిని, సరఫరా కొళాయి దగ్గర నీటిని సేకరించి టెస్టింగ్ కు పంపించడం జరిగినది. తాగునీటికి ఉండవలసిన క్వాలిటీ లేనందున ఆ రిపోర్ట్స్ ను సబ్ కలెక్టర్ కు అందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. అదేవిధంగా ప్రభుత్వం కూడా నీటి నాణ్యతను పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాళ్లపాడు ప్రాజెక్టులో చేపలు సహజ సిద్ధంగా పెంచడం కాకుండా వ్యర్థాలను తీసుకువచ్చి చేపలకు ఫీడింగ్ ఇవ్వటం ద్వారా నీరు కలుషితమై అనేక విధాల సమస్యలు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారని వివరించారు. చేపల పెంపకం పైన కూడా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ల్యాబ్ రిపోర్ట్స్ సబ్ కలెక్టర్ కు అందించిన వారిలో అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు షేక్ రఫీ, ట్రెజరర్ కాకుమాని మాధవరావు, గౌరవ సభ్యులు పోకూరి మాల కొండయ్య,తోకల వెంకటేశ్వర్లు, చింతరబోయిన నరేష్, గాండ్ల హరి ప్రసాదు, షేక్ జిలాని, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పర్యవేక్షణకు అన్ని విధాలుగా తగిన చర్యలు తీసుకుని సాగు,తాగు నీటి సరఫరాకు ఎటువంటి అవాంతరాలు లేకుండా చేస్తామని తెలిపారు.

బ్రాందీ షాపులను నియంత్రించాలి... బెల్టుషాపులను ఎత్తివేయాలి దళిత సంఘర్షణ సమితి

విశాలాంధ్ర- కావలి : బ్రాందీ షాపులను నియంత్రించాలి... బెల్టుషాపులను ఎత్తివేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఆర్‌డిఓ వంశీకృష్ణకు వినతిపత్రం అందచేసారు. ఎక్సైజ్ సూపరింటిండెంట్‌కు తెలియపరుస్తామని చెప్పినట్లు ఎస్ మల్లి తెలిపారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో వచ్చిన కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుంది. కొత్తగా పెట్టిన షాపులు నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల ప్రాంతంలో, ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా, హాస్టల్స్, దేవాలయాల పక్కన ఏర్పాటు చేసి నడుపుతున్నారని ఇది అన్యాయం అని పేర్కొన్నారు. కొత్తగా పెట్టిన మద్యం షాపుల వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళలు, దళిత, గిరిజన కాలనీల్లో పండుగ వాతావరణం ఉందని చంద్రబాబు మద్యాన్ని ఏరుల్కై పారించడం అన్యాయం అన్నారు. ఈకార్యక్రమంలో ఏడుకొండలు, సిహెచ్ జనార్ధన్, శ్యామ్‌సన్, ఎం మోహన్‌రావు పాల్గొన్నారు.

కొళాయిలలో మంచి నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ 7 వార్డు కొత్త పేట లో మంచినీటి పైపులు మురు గు కాలువలో'ఉన్నందున కలుషిత మైన నీరు వస్తున్నాయి. కావున మంచినీటి పైపులను సైడ్ కాలువ లో లేకుండా చేసి మంచి నీరు వచ్చే లాగా చేయాలని, కోతులు, కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ పిల్లలు పెద్దలను భయాందోళన ను సృష్టిస్తు న్నాయి. అంతేగాక కోతులు ఇల్లల్లో దూరి వస్తువులను చిందర వందర చేస్తూ భయాందోళన సృష్టిస్తున్నాయని.అదేవిధంగా కుక్కలు చిన్నపిల్ల లను గాయపరుస్తూన్నాయి. ఇకనైనా అధికారులు జోక్యం చేసుకొని మా వార్డు పరిసర ప్రాంతంలో కుక్కలు, కోతుల బెడద తప్పించి కుళాయి లలో మంచినీరు వచ్చేలాగా తగు చర్యలు తీసుకొవాలని, పారిశు ధ్యం పై కూడా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఎంపీడీఓకు భవానికి వినతి పత్రం అందజెసామని షేక్ మన్సూర్ అక్బర్ తెలిపారు.

శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి తిరునాళ్లకు కావలి ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు..

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండలం అన్నగారి పాలెం పంచాయితీలో వెలసి ఉన్న శ్రీ ముందర పొట్టమ్మ తల్లి, శ్రీ గంగమ్మ తల్లి కుం భాభిషేక మహోత్సవ తిరు నాళ్లుకు సోమవారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను ఇచ్చి ఆహ్వానించారు. ఈనెల 26, 27, 28 తేదీలలో అంగరంగ వైభవంగా జరగబోతున్న శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి మహోత్సవానికి తప్పకుండా హాజరుకావాలని కోరారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కరుణ కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అన్నగారి పాలెం ,తుమ్మలపెంట పంచాయతీలకు చెందిన ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాప కన్ను రాజశేఖర్ రెడ్డి అంత్య క్రియలలో వైసిపి నేతలు

విశాలాంధ్ర-రాపూరు : మం డలంలోని వేపి నాపి గ్రామంలోని పాప కన్ను రాజ శేఖర్ రెడ్డి అంత్య క్రియల్లో పాల్గొని నివాళులు అర్పించిన నెల్లూరు,తిరుపతి.జిల్లాలముఖ్య నేతలు. నెల్లూరు జిల్లా నుంచి మేకపాటి రాజమోహన్ రెడ్డి, మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి,ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్, తిరుపతి జిల్లా నుంచి భూమన కరుణాకర్ రెడ్డి,నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి,భూమన అభినయ రెడ్డి, రాపూరు.డక్కిలి. సైదాపురం. కలువాయి మండల నుంచి. ముఖ్య నేతలు కూడా హాజరయ్యారు.

కావలి రూరల్ హౌసింగ్ ఏ.ఈ గా సిహెచ్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండల హౌసింగ్ ఏ.ఈగా సిహెచ్ శ్రీని వాసరావు సోమవారం కావలి హౌసింగ్ కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన కందుకూరు హౌసింగ్ ఏఈగా విధులు నిర్వహిస్తూ బదిలీపై కందుకూరు నుండి వచ్చి కావలి రూరల్ మండల హౌసింగ్ ఏ. ఈ గా బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కావలి రూరల్ ఏ. ఈ గా పనిచేస్తున్న నరేంద్ర రెడ్డి అర్బన్ హౌసింగ్ ఏఈగా బాధ్యతలు తీసుకున్నారు.

బూడిదమయంగా రహదారులు

విశాలాంధ్ర-ముత్తుకూరు : రోడ్ల విస్తరణలో భాగంగా రోడ్ల నిర్మాణానికి విద్యుత్ ప్రాజెక్టుల నుండి బూడిద తీసుకుని వెళ్లే టిప్పర్ల వల్ల గ్రామాలు, రోడ్లు బూడిద మాయమైపోతున్నాయని అందువల్ల కాలుష్యం పెరిగిపోతుందని బిజెపి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కిషన్ మోర్చా కో కన్వీనర్ పైడి ముక్కల పవన్ కుమార్ తహసిల్దార్ బాలకృష్ణారెడ్డికి సోమవారం వినతిపత్రం అంద జేశారు.అర్జీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాల్టా చట్టానికి వ్యతిరేకంగా ముత్తుకూరు పంచా యతీలో యదేచ్ఛగా తిరుగుతున్న వందలాది ట్యాంకర్లతో 2006 నుండి 2024 వరకు ప్రతినిత్యం రాత్రనకా పగలనకా తాసిల్దార్ ఆఫీస్ కి కూతవేటు దూరంలో భూగర్భ జలాలను హరించి వేస్తున్న మండలంలోని సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమని వారు తెలిపారు అదేవిధంగా సాగరమాల నేషనల్ హైవే పేరుతో నిరంతరం థర్మల్ విద్యుత్ కేంద్రాల నుండి బల్కర్ లు టిప్పర్ల ద్వారా ముత్తుకూరు కోడలిలో ఎటువంటి అనుమతులు లేనప్పటికీ వాహనాల రాకపోకలతో ముత్తుకూరు పంచాయతీ ప్రజలు దుకాణదారులు చిరు వ్యాపారస్తులు కాలుష్యం బారిన పడి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు అలాగే బ్రిటిష్ కాలం నుండి ముత్తుకూరులో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ శిథిలావస్థలో ఉన్నది ఈ స్థలం కూడా భవిష్యత్తులో ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉన్నదని వారు తాసిల్దారుకు తెలియజేశారు. తాసిల్దార్ స్పందిస్తూ పై విష యాల పైన సంబంధిత అధికారులకు తెలియజేసి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారని తెలిపారు.

14 వరకు రెవెన్యూ సదస్సులు -తాహసిల్దార్ పిఎల్ నరసింహం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మండలంలో ఈ నెల 19వ తేది నుండి నవంబర్ 14వ తేదివరకు గ్రామ సదస్సులు అయా గ్రామల సచివాలయంలో,గ్రామ పంచాయ తీలలో, రెవెన్యూ ఇన్స్పెక్టర్,విలెజ్ రెవెన్యూ అధికారులు,మండల సర్వేర్‌లతో రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరుగుతుందని. సోమ వారం గూడూరుపల్లి ఎంపిపి పాఠశాలలో, మధ్యా హ్నం వెపినాపి, అక్క మాంబ పురంకు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. మంగళవారం గోగు నరసాపురం ఎంపిపి పాఠశాలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తారన్నారు.

అమరా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన కావలి మాజీ శాసనసభ్యులు..

విశాలాంధ్ర- కావలి:కావలి పట్టణంలోని 28వ వార్డు వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ అమర శ్రీనివాస్ బాబాయ్ అరుణో దయ క్లాత్ మార్కెట్ వ్యవస్థా పకులలో ఒకరైన అమరా వెంకటేశ్వర్లు ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి వారి నివాసమునకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొద్ది సేపు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని ఆ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు కావలి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయంలో గ్రీవెన్స్ డేలో 7అర్జీలు

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండల రెవెన్యూ కార్యాల యంలో సోమవారం జరిగిన ప్రజావిజ్ఞప్తుల దినంలో కావలి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్‌కు ప్రజలు పలు సమస్యలపై 7 అర్జీలు ఇచ్చారు. మండలంలోని ప్రజల నుంచి పలు అంశాలపై అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మార్వో తెలిపారు.

బిలకూటక్షేత్రంలో తూర్పు రాజగోపుర మహా ద్వారా ప్రతిష్ట

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలుమండలంలో ప్రఖ్యాతపుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కొండ బిట్రగుంట శ్రీబిల కూటక్షేత్రప్రసన్నవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం తూర్పు రాజ గోపుర మహాద్వార ప్రతిష్టను, దాతలు మన్నె మాలసుకుమార్ రెడ్డి, ఈతముక్కలచంద్ర శేఖరరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పండి తుల వేదమంత్రోచ్చరణలనడుమ వైఖానస ఆగమశాస్త్రానుసారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారిదేవస్థానంలో రాజ గోపురనిర్మాణానికి తాను1.5 లక్షలు, చంద్రశేఖరరెడ్డి 50 లక్షలుఖర్చు చేస్తున్నామన్నారు.అనంతరం ధ్వజస్తంభం వద్దగల బలిపీఠాలు, తూర్పుమెట్లమార్గం తన సొంతఖర్చులతో నిర్మించి రెండుమూడునెలలలో స్వామివారికి అంకిత మిస్తామన్నారు. గతంలో దేవస్థానంఅభివృద్ధికి తిరుమల తిరుపతిదేవస్థానం స్థపతుల సూచన లతో, ఆగమ శాస్త్రానుసారం మాస్టర్ ప్లాన్ తయారుచేశామన్నారు. త్వరలో కావలిశాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి కూడా దేవస్థానంమాస్టర్ ప్లాన్ అందజేసి రాజకీయాలకుఅతీతంగా స్వామివారిఆలయఅభివృద్ధికి కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో పాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పల్లె పండుగతో గ్రామాలాభివృద్ధి

విశాలాంధ్ర-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తిరుపతి పాం మెంటు టిడిపి గౌరవాధ్యక్షులు, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు కొత్త పల్లి రమేష్ కుమార్ తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమం లో భాగంగా బ్రహ్మదేవం గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ గ్రామంలోని టిడిపి నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటుఅయ్యి కనీసం ఆరునెలలు కూడా కాలేదని, తమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి పనులను పరుగులు పట్టిస్తున్నారని ఆయన తెలిపారు. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించారని అందులో భాగంగానే గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో చేప ట్టాల్సిన అభివృద్ధి పనులను ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామ సభలో ఆమోదించిన పనులకు నిధులు కూడా మంజూరు ప్రభుత్వం చేసిందని అందువల్లే ప్రస్తుతం గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు ఆలూరు విష్ణు వర్ధనరావు, బద్రి,గ్రామ సర్పంచ్ ఏందోటి సుధాకర్, సచివాలయం కార్యదర్శి లెనిన్, టీడీపీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పత్రికాస్వేచ్ఛపైఅక్రమ కేసులు తగదు- ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు : ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగాఉండి పని చేస్తూ ఉన్న పత్రికలపై అక్రమ కేసులు బనాయించడం దేశానికి మంచిది కాదని నెల్లూరు జిల్లా ఏపీడబ్ల్యూజే నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల రాస్తే వాటిలో నిజం ఎంతో తెలుసుకోవాలే తప్ప అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. సాక్షి ఎడిటర్ పై పెట్టిన కేసును వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు వ్యతిరేకంగా ఉన్నందువలనే అధికారాన్ని కోల్పోవడం జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం గుర్తు చేసుకొనిమీడియా స్వేచ్ఛకు భంగంకలిగించ కుండాచూడాలన్నారు. సుప్రీంకోర్టుతో సహా వివిధ న్యాయస్థానాలు పాత్రికేయులపైఅక్రమ కేసులు బనాయించరాదనిముటికాయలువేసినప్పటికీకూటమిప్రభుత్వంలో ఎటువంటి మార్పు రాకపోవడం సరికాదన్నారు. అధికారాల్లో మార్పు వచ్చిన జర్నలిస్టులపై దాడుల కేసుల్లో ఎటువంటి మార్పు లేదన్నారు. జర్నలిస్టులు రాసే వార్తలు ప్రభుత్వాన్ని విమర్శించేలా ఉన్నా యననే కారణంతోనే క్రిమినల్ కేసులు పెట్టవద్దని అన్నారు.అధికారబలంతో మీడియాగొంతు నొక్కేప్రయత్నాలుఉంటేఅటువంటివాటినిఆదిలోనేఆపివేయాలన్నారు.ఈకార్యక్రమంలోఏపీయ ూడబ్ల్యూజేనాయకులుజయప్రకాష్,మస్తాన్ రెడ్డి, దయశంకర్,సివిఆర్ రమేష్,కాజా,హనుక్ తోపాటు పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫోటోగ్రాఫర్స్ లు పాల్గొని కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు ఈ విషయాన్ని కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని వారికి తెలిపారు

పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది..డిఎస్‌పి పి.శ్రీధర్

విశాలాంధ్ర-కావలి: పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం కావలి డిఎస్పి పి శ్రీధర్ ఆధ్వర్యంలో ఒకటో పట్టణ సిఐ షేక్ ఫిరోజ్ ఖాన్, టూ టౌన్ సిఐ కొండవీటి శ్రీనివాసులు, రూరల్ సీఐ రాజేశ్వరరావు ఎస్సైలు తిరుమలరెడ్డి, బాజీ బాబు, సుమన్, జమాల్ వలి, గోపీచంద్, వెంకటేశ్వర్లు, గౌస్ బాషా పోలీస్ సిబ్బంది కావలి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి కావలి టౌన్, పెం డెం సెంటర్ వరకు కావలి రూరల్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేశారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ కలిసి ర్యాలీ నిర్వహించినారు.ముందుగా డి.ఎస్.పి కార్యాలయంలో పోలీస్ అమరవీరులకు వందన కార్యక్రమం నిర్వహించి ఈ సమా జానికి వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కావలి డి.ఎస్.పి పి శ్రీధర్ మాట్లాడుతూ అక్టోబర్ 21వ తేదీన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటామన్నారు. పోలీస్ అమరవీరులు త్యాగాలు వెలకట్టలేనిమన్నారు. సమాజం లోని ప్రతి పౌరుడు పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ లా అండ్ ఆర్డర్ పై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో శాంతిభద్రతల కోసం ప్రతి యువత పాటుపడాలని సూచించారు. పోలీసులు ప్రజల మానప్రాణాలను కాపాడటమే కాదు ఈ దేశం కోసం ప్రాణ త్యాగం చేయడానికైనా సిద్ధంగా ఉన్నారని ఆ అమరవీరుల త్యాగమే నిదర్శనమని కావలి డిఎస్పి పి.శ్రీధర్ అన్నారు.

వర్షంతో రైతుల్లో ఆనందం

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డి పాలెం: ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో రైతుల్లో ఆనం దం నెలకొంది. బుచ్చిరెడ్డి పాలెం మండలంలో మొత్తం 900 ఎకరాలు వైరు పైరుకు సంబం ధించింది అయితే రేబాల దామరమడుగు గ్రామాల్లో ఐదు ఎకరాల నారు రైతులు పోసి ఉన్నారు ఇంకా కొద్ది రోజుల్లో నారువేతలకు సిద్ధమవుతున్నారు ఈ రెండు గ్రామాల్లో ఐదు ఎకరాల నారుమడులు సుమారు 100 ఎకరాలకు సరిపడా నారువేతలకు సరిపోతుంది కొంతమంది రైతులు నారుమడులకు కూడా సిద్ధమై పొలాన్ని కొంత భాగం దున్నుతూ ఉన్నారు త్వరలో రైతులు నారుమడులు వేసే అవ కాశం ఉంది అయితే బుచ్చిరెడ్డిపాలెం మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డిని వివరాలు కోరగా ఆయన అందుకు స్పందించి ఇలా తెలిపారు బిపిటి రకం16 39 నారుమడులు నవంబర్ 15 వరకు రైతులు నారు పోసుకోవచ్చని స్పష్టం చేశారు ఆ తర్వాత కేఎన్ఎమ్ రెండో రకం 150 48 రకం విత్తనాలను రైతులు నారుమూడులకు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు ఇప్పటివరకు ప్రస్తుత వాతావరణం రైతులకు అనుకూలంగా ఉందనే చెప్పకనే చెప్పవచ్చును. నార్వేదల నేపథ్యంలో ముందుగానే రైతులు పొలాన్ని దూకి చేసి జీలగ వేసిన సందర్భాన్ని కూడా మనం ప్రస్తానం చేసుకోవచ్చు ఈ వాతావరణం తో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శులకు దిశ నిర్దేశం : ఎంపీడీవో శ్రీదేవి..

విశాలాంధ్ర-కావలి రూరల్: మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులదరు బాధ్యతతో వ్యవరిస్తూ విధిగా పనిచేయాలని కావలి మండల అభివృద్ధి అధికారి సిహెచ్ శ్రీదేవి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం కావలి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి మండలంలోని అన్ని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ హాజరు ప్రతిరోజు సకాలంలో నమోదు చేయాలి. షెడ్యూల్డ్ ప్రకారం జరగాల్సిన అంశం అన్ని సక్రమంగా నిర్వహించాలి. గ్రామపంచాయతీలలో ట్యాంకులన్నీ క్లీన్ చేయించి క్లోరేషన్ చేయించాలి. శానిటేషన్ లో భాగంగా బ్లీచింగ్ చల్లించాలి. ఎంజి ఎన్ఆర్ఐజి ద్వారా మంజూరు కాబడిన అన్ని వర్కులు సకాలంలో మొదలయ్యే విధంగా స్థానికంగా చర్యలు తీసుకోవాలి. పంచాయతీలలోని 15 ఫైనాన్స్ గ్రాంట్ ను సక్రమంగా వినియోగించాలి. సచివాలయం నుండి ప్రజలకు అందించే అన్ని సేవలు పట్ల సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండేటట్లు పంచాయతీ కార్యదర్శులు మానిటరింగ్ చేయాలి అని ఎంపీడీవో శ్రీదేవి కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ రేట్లు కన్నా అధిక ధరలకు మద్యాన్ని అమ్మితే కఠిన చర్యలు..ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులు

విశాలాంధ్ర-కావలి: కావలి డివిజన్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలలో నిర్వాహకులు మద్యం బాటిల్ పై ఉన్న ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ రేట్లకు మద్యాన్ని అమ్మితే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని కావు న ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులు హెచ్చరించారు. సోమవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కావలి డివిజన్లో 17 మద్యం దుకాణాలు లక్కీ డ్రా విజేతగా నిలిచారన్నారు. వారం దరికీ తాత్కాలిక లైసెన్స్ లు ఇచ్చి షాపులు ఏర్పాటు చేసుకోమని చెప్పామన్నారు. ప్రస్తుతానికి 15 మద్యం దుకాణాలు ప్రారంభిం చారన్నారు. త్వరలో రెండు మద్య దుకాణాలు కూడా ప్రారంభి స్తారని తెలిపారు. ఎవరైనా మద్యం దుకాణ%శీ% నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మద్యం అమ్మకాలు చేయా లన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుంకర శ్రీనివాసులు తెలిపారు.

అన్న క్యాంటీన్లో పులగం కుటుంబ సభ్యుల అన్నదానం

విశాలాంధ్ర-కావలి: కావలి మండలం అన్నగారి పాలెం పంచాయితీకి చెందిన పులగం నరసింహారావు 4వ వర్ధంతి సందర్భంగా సోమ వారం ఆయన కుమార్తె పులగం సంధ్యారాణి ఆధ్వ ర్యంలో పులగం రామారావు, పులగం మదన్మోహన్, పులగం ప్రసాద్ సౌజన్యంతో అన్న క్యాంటీన్లోని పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పులగం రామారావు మాట్లాడుతూ మా తమ్ముడు పులగం నరసింహారావు నాలుగో వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నా క్యాంటీన్ ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం భోజనం అన్నదానం చేయటం ఆనం దంగా ఉందన్నారు.

రక్తదానం చేసిన యువ నేత

విశాలాంధ్ర - మనుబోలు:మండల కేంద్రమైన మనుబోలు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పర్లపాడు గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకుడు కూరపాటి సురేష్ రక్తదానం చేశారు. యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ శిబిరంలో తాను పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం శిబిరం నిర్వహించిన రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో నుండి పలువురు యువకులు రక్తదానం చేశారు. గతంలోకూడా అనేకసార్లు సురేష్ రక్తదానం చేయడం గమనార్హం.